# PRTU TS

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం

3-5-1039, నారాయణగూడ, హైదరాబాద్- 500 029

(రిజిస్ట్రేషన్ సంఖ్య 67/73)

ఫోన్లు : 23220495 (PVR), 23224193 (PSR)

23225740 (O) ఫ్యాక్స్ : 040 23224193

www.prtuts.org

# సంఘ నియమావళి - 2014
# మరియు
# ఎన్నికల నియమావళి - 2014

1. Registration No. 67/73
2. Govt. Recognition vide G.O.Ms. No. 604, Education dt. 2-5-1978
3. Permanent Membership in AP Civil Services Joint Staff Council vide G.O.Ms. No. 303 Genl. Admn. (Ser-Wel) Department Dt. 22-06-1994
4. Renaming Panchayati Raj Teachers A.P. As Progressive Recongised Teachers Union, A.P. vide G.O.Ms. No. 256, Genl. Admn. (Ser-Wel) Department, Dated: 3105-2002



**శ్రీ పి. వెంకట్ రెడ్డి**
రాష్ట్ర అధ్యక్షులు
సెల్: 94402 95265, 91776 66657



**శ్రీ పి. నరోత్తం రెడ్డి**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
సెల్: 98660 19766

# PRTU TS

## సంఘ నియమావళి - 2014

## మరియు

## ఎన్నికల నియమావళి - 2014


**ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్,**

**తెలంగాణ స్టేట్**

**3-6-1039, నారాయణగూడ, హైదరాబాద్ - 500029**

**PHONES : 23220495 (PVR) 23224193 (PSR) 23225740 (O)**


1. Registration No. 67/73
2. Govt. Recognition vide G O. Ms. No. 604, Education, Dt: 2-5-1978.
3. Permanent Membership in A.P Civil Services Joint Staff Council Vide G.O. M.S. No. 303 General Admn. (Ser. Wei) Department, Dated 22-06-1994.
4. Re-naming Panchayat Raj Teachers A.P. as Progressive Recognised Teachers Union A.P. vide G O. Ms. No. 256 Genl. Admn. (Ser Wei) Department, Dated 31-5-2002.

ప్రధమ ముద్రణ : అక్టోబర్ 2014

**కాపీలు లభించు చోట**

**"PRTU Bhavan"**

ఇ.నెం. 3-5-1039,

నారాయణగూడ

హైదరాబాద్ - 500 029

ముద్రణ :

**రఘు మోహన్ ప్రింటర్స్**

ఇ.నెం. 3-4-663/25, గ్రౌండ్‌ఫ్లోర్, మార్కెట్ లేన్,

నారాయణగూడ, హైదరాబాద్ - 500 029

సెల్ : 9393947989, ఫోన్ : 040-2756 6664

# సంఘ నియమావళి - 2014 మరియు
# ఎన్నికల నియమావళి - 2014

## ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం నూతన నియమావళి 21-10-2014 నుండి అమలులోకి వచ్చింది.

**నియమము:**

1. **పేరు :** సంఘము "ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం" అను పేరుతో పిలువబడును.

**2. నిర్వచనము:**

ఎ) "సంఘము" అనగా ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం

బి) "శాఖ" అనగా సంఘముచే ఆమోదింపబడిన ఆవిధంగా గుర్తింపబడిన సంఘము యొక్క శాఖ.

సి) "మండలము" తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముచే నిర్దేశింపబడిన రెవెన్యూ మండలము.

డి) "అర్బన్" శాఖ అనగా మున్సిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అని భావించబడను.

ఇ) "జిల్లా" అనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే జిల్లాగా గుర్తించబడిన ప్రాంతము.

ఎఫ్) "రాష్ట్రము" అనగా తెలంగాణ రాష్ట్రము.

జి) పాఠశాల అనగా మండల మరియు జిల్లా పరిషత్, ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపాలిటీ, ITDA పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, సెకండరీ మరియు ఆదర్శ (మోడల్) పాఠశాలలని భావము. ప్రభుత్వము నుండి వేతనాలు పొందుతున్న ప్రతి పాఠశాల ఉపాధ్యాయుడు అర్హుడు.

హెచ్) "ప్రాథమిక విభాగము" అనగా పాఠశాల సముదాయము (School Complex) పరిధి.

ఐ) "రాష్ట్ర సంఘ కార్యాలయము" రాష్ట్ర సంఘ కార్యాలయము 3-5-1039, నారాయణగూడ, హైదరాబాద్.

జె) "పర్యాయము" అనగా రెండు క్యాలెండర్ సంవత్సరములు (జనవరి నుండి డిసెంబర్)

**3. ఆశయములు - ఉద్దేశ్యములు:**

ఎ) ఉపాధ్యాయులలో ఐక్యత, జాతీయ సమైక్యతా భావములను పెంపొందించుట.

బి) ఉపాధ్యాయులందరు తమ హక్కులను, విధులను గుర్తించునట్లు చేయుట.

సి) ఉపాధ్యాయుల అంతరంగిక శక్తులను వెలికితెచ్చుట, మరియు సమాజము నందు వారి ప్రతిపత్తిని పెంచుటకు కృషి చేయుట.

డి) ఉపాధ్యాయ సంక్షేమ పథకములు నిర్వహించుట.

ఇ) ఉపాధ్యాయుల వృత్తిపరమైన సమస్యల సాధనకు కృషి చేయుట.

ఎఫ్) ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను మెరుగుపరుచుట.

జి) "అందరికీ విద్య" ద్వారా సమాజ వికాసమునకు తోడ్పడుట.

హెచ్) అభివృద్ధిదాయకమగు విద్యా విషయమైన అన్ని కార్యక్రమములందు ప్రభుత్వముతోనూ ఒకేరకమగు ఆశయములు, భావసారూప్యముగల ఇతర సంస్థలతో లక్ష్యసాధనకు సహకరించుట.

ఐ) విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచుట

జె) ఉపాధ్యాయుల జీవన ప్రమాణాల స్థాయి పెంచుట

## 4. ఆశయ సఫలతకు మార్గాలు

ఎ) అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వాస్తవ సమస్యలను వారికి అందించుటకై సంస్థ అధికారమాసపత్రికగా "తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యాయ"ను వెలువరించాలి.

బి) ఆయా సమయాల్లో సభ్యులను చైతన్యవంతులను చేయుటకు, సంఘ ఆశయాలను తెలిపి అట్లు నడిపించుటకు తోడ్పడడానికి కరపత్రాలు ప్రకటించాలి.

సి) ఆశయసామ్యం గల సంఘములతో ఒకే విధమైన సమస్యలపై ఐక్య కార్యాచరణను రూపొందించుకుంటూ, భిన్న సమస్యలపై తానుగా తన ప్రణాళికను నిర్ణయించుకోవాలి.

డి) సోదర సంఘముల బాధ్యులను సంఘ కార్యక్రమాల సమయంలో ఆహ్వానించుట, వారి ఆహ్వానాలపై ప్రతినిధులను పంపాలి.

ఇ) విజ్ఞప్తులు, సభలు, సంప్రదింపులు, న్యాయస్థానాలు, ధర్నాలు తదితరమైన మార్గాల ద్వారా సమస్యల పరిష్కారానికి కార్యక్రమాలు చేపట్టాలి.

ఎఫ్) విద్యావిషయికమైన అన్ని కోణాలలోనూ ఉపాధ్యాయుల ప్రాతినిధ్యాన్ని ఏర్పరచుకునేందుకు ప్రభుత్వంతో ప్రాతినిధ్యం వహించాలి.

జి) శాసనపరిషత్ మరియు శాసనసభల సభ్యుల ద్వారా ఉపాధ్యాయుల ద్వారా మన సమస్యలు ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు కృషి సల్పాలి.

హెచ్) బాధితోపాధ్యాయుల కుటుంబ సంక్షేమానికై, నిధులను ప్రోగు చేయాలి.

ఐ) శాస్త్రీయ విద్యావిధానాన్ని నెలకొల్పేందుకు వీలుగా విద్యా ప్రణాళికలను రూపొందించి ప్రభుత్వము అమలు జరిపేటట్లు కృషి చేయాలి.

జె) ప్రజా సహకారానికై సమస్యలను అధికారుల దృష్టికి, సభ్యుల దృష్టికి మరియు సంఘ వార్తాప్రచారానికి పత్రికలలో ప్రకటనలు చేయాలి.

కె) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు జాతీయ, అంతర్జాతీయ సంఘాలలో సభ్యత్వం మరియు సహకారం తీసుకోవాలి.

ఎల్) జాతీయ, అంతర్జాతీయ సమావేశాలకు ఆహ్వానించుటకు, హాజరగుటకు పరస్పరం కృషి చేయాలి.

## 5. కార్యక్రమము

ఎ) రాష్ట్రము నందలి ఉపాధ్యాయుల యొక్కయు, దేశంలోని ఇతర రాష్ట్రముల ఉపాధ్యాయుల యొక్కయు, సర్వీసు నిబంధనలు, వేతన పరిమాణము, సెలవు నియమములు మరియు ఉద్యోగి సంక్షేమ కార్యక్రమముల యందు గల వ్యత్యాసములను తులనాత్మకంగా అధ్యయనము చేయుట.

బి) ఉపాధ్యాయులకు చెందిన సర్వీసు నిబంధనలను, వేతన సూత్రముల ననుసరించి మరియు వేతన సవరణ ప్రతిపాదనలను తద్వారా లభించిన ఉత్తర్వులను రాష్ట్రమునకు చెందిన విద్యా సంస్కరణలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తెచ్చుట.

సి) విద్యా సంబంధమగు పరిశోదనా కేంద్రములను, సభ్యుల సమావేశములను, క్రీడోత్సవములను, విద్యా సంబంధమగు గోష్ఠులు, విహారయాత్రలను, నెలసరి బులిటెన్‌లను మరియు పత్రికలను నిర్వహించుటకు ప్రోత్సహించుట.

డి) సంయుక్త కార్యాచరణ సంఘముతోను సహకరించి న్యాయసమ్మతమైన హక్కులను సాధించుట.

ఇ) సంఘ ఆశయాలకు సంబంధించిన ఇతర సాంఘిక, వైజ్ఞానిక, సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించుట.

ఎఫ్) విద్యావిధానం పై పాఠ్యప్రణాళిక, విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకములు, ఇతర విద్యా సంస్కరణలపై సంఘ అభిప్రాయములను ప్రభుత్వము, ఇతర సాంఘిక సంస్థలకు తెలియజేయుట.

## 6. సభ్యత్వము - అర్హతలు

ఎ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న మండల, జిల్లా పరిషత్తు, ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపాలిటీ మరియు ITDA పరిధిలోని ప్రాథమికోన్నత మరియు సెకండరీ పాఠశాలల్లో, మోడల్ స్కూల్స్‌లో పనిచేయుచున్న అన్ని కేటగిరీల ఉపాధ్యాయులు సభ్యత్వమునకు అర్హులు.

బి) ఉపాధ్యాయులు అనగా ఉప విద్యాధికారుల, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (గ్రేడ్ – I & II), MEOలు, Dy.IOSలు, స్కూల్ అసిస్టెంట్‌లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్పెషలిస్టు (మ్యూజిక్, డ్రాయింగ్, క్రాఫ్ట్),

వృత్తివిద్య ఇతరములు) ఉపాధ్యాయులు. మోడల్ స్కూల్ PGTలు, TGTలు, SSA లో పనిచేయు CRPలు కస్తూరి బా పాఠశాలల కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు మాత్రము ఓటుహక్కులేని సభ్యత్వంనకు అర్హులు.

## 7. సభ్యత్వరుసుము

ఎ) రెండు సంవత్సరముల కాలపరిమితిలో ప్రతి సంవత్సరము సభ్యత్వ రుసుము రూ. 100/- (ఒక వంద రూపాయలు) సభ్యత్వ రుసుము నందు రూ. 40/- (నలభై) మండలశాఖకు, రూ. 25 (ఇరవై ఐదు) జిల్లాశాఖకు, రూ. 25/- (ఇరవై ఐదు) రాష్ట్రశాఖకు, రూ. 10/- (పది) మాసపత్రికకు చెందును.

బి) ప్రతి రెండు సంవత్సరాల టర్మ్‌లో ప్రతి క్యాలండర్ సంవత్సరమునకు ఒక పర్యాయము జనవరి నుండి ఏప్రిల్ వరకు సభ్యత్వము చేర్పించు కార్యక్రమము పూర్తి చేయాలి.

సి) నూతనముగా నియమింపబడిన ఉపాధ్యాయులు మండల/పట్టణశాఖల ఎన్నికల తుది జాబితా ప్రకటించినప్పటికి సభ్యత్వము పొందుటకు అర్హత కలిగియుందురు.

డి) మండల/పట్టణశాఖ ఎన్నిక నిమిత్తము ఓటర్ల తుదిజాబితా ప్రకటనకు ముందు సర్వీసులో గల ఏ ఉపాధ్యాయుడైనను సభ్యత్వము పొందవచ్చును. మండల తుది ఓటర్ల జాబితా ప్రకటించిన తర్వాత ఎవరైనా సభ్యత్వము పొందినచో అట్టి సభ్యునికి ఆ పర్యాయము ఓటుహక్కు కల్పించబడదు.

## 8. సాధారాణ నిధి (జనరల్ ఫండ్)

మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలలో సంఘ కార్యక్రమములైన విద్యా సదస్సులు, క్రీడలు, సాంస్కృతిక/పోరాట కార్యక్రమముల నిర్వహించుటకు సాధారణ నిధి సేకరించాలి. వసూలైన సాధారణ నిధి నుండి 50% మండలశాఖ వినియోగించుకొని, 25% జిల్లాశాఖకు, 25% రాష్ట్రసంఘమునకు పంపాలి. ఆదాయ, వ్యయాలను రాష్ట్రశాఖ ఆమోదము పొందాలి.

## 9. సంఘ పతాకం

సంఘ పతాకం పాలపిట్ట రంగు దానిపై పింక్ రెడ్ కలర్ సంఘ చిహ్నంతో పాటు PRTU TS అని ఎరుపురంగులో వ్రాయబడియుంటుంది. పతాక పరిమాణం (Size) పొడవు, వెడల్పులు 3:2లో ఉండును. సంఘ కార్యక్రమాలు, విద్యా సదస్సులు, ఆటల పోటీలు తదితర కార్యక్రమము ముందు, జాతీయ జెండా ఆవిష్కరణ తరువాత PRTU పతాక ఆవిష్కరణ చేయాలి.

## 10. సంఘ ఆవిర్భావ దినోత్సవం

1971 ఫిబ్రవరి 9న PRTU TS సంఘం ఆవిర్భవించింది. (స్థాపించబడినది) ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 9న సంఘ ఆవిర్భావ దినోత్సవం జరపాలి. సమావేశములు నిర్వహించి

సంఘ పతాకావిష్కరణ గావించి PRTU సాధించిన విజయాలు చాటిచెప్పి, ప్రస్తుత సమస్యల సాధనకు చర్చ జరపాలి. భవిష్యత్ కార్యక్రమానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.

**11. ప్రమాణము**

సంఘమునకు చెందిన ప్రతి ప్రాథమిక సభ్యుడు ఈ క్రింది ప్రవర్తనా నియమావళిని పాటింగలనని ప్రమాణం చెయ్యవలెను.

ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ ప్రాథమిక సభ్యునిగా నేను సంఘం యొక్క ఆశయములకు, ఉద్దేశ్యములకు కట్టుబడియుందుననియు, ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తూ, వృత్తి గౌరమును నిలబెట్టెదననియు, సంఘంచే అప్పగించబడిన బాధ్యతలను నిర్వహించెదననియు ప్రమాణం చేయుచున్నాను.

**గమనిక:-** కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనప్పుడు ప్రమాణంలో "ప్రాథమిక సభ్యుడిగా" అను పదమునకు బదులుగా "మండల / పట్టణ / జిల్లా / రాష్ట్ర" కార్యవర్గ సభ్యునిగా అని చేర్చి ప్రమాణం చేయవలెను.

**12. నిర్మాణము**

సంఘము 1. ప్రాథమిక విభాగము, 2. మండల/పట్టణశాఖ, 3. జిల్లాశాఖ, 4. రాష్ట్ర సంఘమును అను నాలుగు దశలుగా నిర్మాణము జరుగును.

**13. ప్రాథమిక విభాగము**

ప్రాథమిక విభాగమగు నియమము 2 (హెచ్) ప్రకారము ఏర్పడును. ప్రాథమిక విభాగము దానికి సంబంధించిన అందరు ప్రాథమిక సభ్యులచే ఏర్పడును. ప్రతి రెండు సంవత్సరములకొక పర్యాయము జూలై నెలలో ఏర్పాటు చేసిన ప్రాథమిక విభాగమునకు సంబంధించిన జనరల్ బాడీ సమావేశంలో ప్రాథమిక సభ్యుల నుండి ఆ ప్రాథమిక విభాగమునకు కార్యదర్శిని ఎన్నుకొందురు.

ఎ) ప్రాథమిక విభాగపు సమావేశము కనీసము సంవత్సరమునకు 3 పర్యాయములు జరుపబడవలెను.

బి) ప్రాథమిక విభాగపు కార్యదర్శి సంఘమునకు సంబంధించిన ఏ అంశమునైనను ఆ ప్రాథమిక విభాగపు పక్షాన మండల / పట్టణ శాఖకు తెలియు చేయుచు ఉత్తర ప్రత్యుత్తరములను జరుపు అధికారము కలిగియుండును.

సి) ప్రాథమిక విభాగపు కార్యదర్శి ఆ శాఖకు సంబంధించిన అన్ని రికార్డులను ప్రాథమిక సభ్యులకు సంబంధించిన అన్ని వివరములను సేకరించి సక్రమముగా నిర్వహించుటకు బాధ్యుడు.

డి) అవసరమైన సందర్భములందు ప్రాథమిక సభ్యుల యొక్క అభిప్రాయములను రహస్య ఓటింగ్ పద్ధతిన సేకరించి సంఘము యొక్క శాఖలకు తెలియుజేయుట కార్యదర్శి బాధ్యత. ప్రాథమిక విభాగపు కార్యదర్శి సంఘ నిర్మాణము నందును, నిర్వహణ యందును ప్రధానమైన కీలకస్థానమును వహించును.

ఇ) ప్రాథమిక విభాగము కార్యదర్శి సదరు సమావేశమునకు సంబంధించిన కార్యక్రమ విషయములను, చేసిన నిర్ణయాలను తగినవిధంగా నమోదు చేయుచు సంబంధిత మండల/పట్టణ శాఖ ప్రధానకార్యదర్శికి దాని నకలును పంపవలెను.

ఎఫ్) ప్రాథమిక విభాగపు కార్యదర్శి తన శాఖకు సంబంధించిన సభ్యులను సమైక్యంగా ఉంచుటకు సంఘ కార్యకలాపములను ఎప్పటికప్పుడు తన సభ్యులకు తెలియపరుచుచూ సంఘ కార్యక్రమము పట్ల సభ్యులలో తగు ఉత్తేజమును కల్పించుటకు కృషి చేయవలయును.

**14. మండల / పట్టణ శాఖ నిర్మాణము - విధులు**

మండలము / మునిసిపాలిటీ / కార్పొరేషన్ ప్రాథమిక సభ్యులందరు కలిసి మండల / పట్టణశాఖగా ఏర్పడును.

ఎ) మండల / పట్టణశాఖలోని ప్రాథమిక సభ్యులు రహస్య ఓటింగ్ పద్ధతిలో జిల్లాశాఖచే నిర్దేశింపబడిన స్థలము, తేది మరియు కాలము లందు ప్రతి రెండు సంవత్సరముల కొక పర్యాయము, అక్టోబర్ నుండి నవంబర్ మాసములోగా ఈ క్రింది మండల/ పట్టణశాఖను మరియు కౌన్సిలర్లను ఎన్నుకొందురు.

**మండల, పట్టణ కార్యవర్గము**

| | |
|---|---|
| 1. అధ్యక్షులు | 01 (ఒకటి) |
| 2. ప్రధాన కార్యదర్శి | 01 (ఒకటి) |
| 3. అసోసియేట్ అధ్యక్షులు | 01 (ఒకటి) |
| 4. ఉపాధ్యక్షులు | 01 (ఒకటి) |
| 5. మహిళ ఉపాధ్యక్షులు | 01 (ఒకటి) |
| 6. కార్యదర్శులు | 01 (ఒకటి) |
| 7. మహిళ కార్యదర్శి | 01 (ఒకటి) |
| మొత్తము | 07 (ఏడుగురు) |

**కౌన్సిలర్లు:** ప్రతి 50 మంది సభ్యులకు ఒక జిల్లా కౌన్సిలర్, 100కు ఇద్దరు, 150కి ముగ్గురు... చొప్పున కౌన్సిల్ పోస్టులు ఏర్పడుతాయి. ఉదా:- ఒక మండలంలో 226 మంది సభ్యులు ఉంటే 4గురు కౌన్సిలర్ పోస్టులు ఉంటాయి. 250 మందికి మాత్రమే 5వ కౌన్సిలర్ పోస్టు వస్తుంది.

**గమనిక:** మండల/పట్టణ శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు కౌన్సిలర్లు మాత్రమే జిల్లా కౌన్సిల్లో సభ్యులు. వీరు మాత్రమే జిల్లాశాఖను ఎన్నుకోవడానికి ఓటు హక్కును కల్గి ఉంటారు. ప్రతి జిల్లా కౌన్సిల్ సమావేశానికి మండల/పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు కౌన్సిలర్లను ఆహ్వానించాలి.

బి) మండల / పట్టణశాఖ కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక విభాగపు కార్యదర్శులు కలిసి మండలశాఖ / పట్టణశాఖ కార్యనిర్వాహక వర్గముగా ఏర్పడును.

సి) సంఘము యొక్క ఆశయముల సాధనకు, చేపట్టవలసిన కార్యక్రమములను రూపొందించుటకు, మండల కార్యనిర్వాహకవర్గము విధిగా ప్రతి నాలుగు నెలలకొకసారి సమావేశము కావలసియుండును. ప్రతి సంవత్సరము మండలంలో / పట్టణంలో కనీస కార్యక్రమములు రూపొందించుట, దాని పనులు జరుగునట్లు చూచుట, మరియు ఎప్పటికప్పుడు రాష్ట్ర సంఘము, జిల్లాశాఖలచే నొసంగబడు కార్యక్రమములను చేపట్టుట, వారితో ఉత్తర, ప్రత్యుత్తరములు సలుపుట మండల కార్యవర్గము యొక్క బాధ్యత.

డి) టర్మ్ మొదటి సంవత్సరములోని ఏప్రిల్ నెలలోగా జిల్లా, రాష్ట్రశాఖల సభ్యత్వ వాటాల మొత్తమును జిల్లా ప్రధాన కార్యదర్శికి అందజేసి జిల్లాశాఖ అనుమతితో విధిగా సర్వసభ్య సమావేశము నిర్వహించి, కొనసాగింపు పత్రాన్ని (Continution Certificate) మండల / పట్టణ కార్యవర్గము పొందవలెను. లేని యెడల కార్యవర్గము రద్దు అయినట్లుగా భావింపబడును. ఒకవేళ ప్రధాన బాధ్యులు ఆయా వాటాల మొత్తము చెల్లించనిచో వారిపై చట్టపరమైన చర్యలు గైకొనబడును. బకాయి పడిన వారు తదుపరి ఎన్నికల్లో పోటీకి అనర్హులు

ఇ) మండల / పట్టణ శాఖకు సంబంధించిన సంఘము యొక్క అన్ని రికార్డులను నిర్వహించుట, మండలము / పట్టణములోని అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన అన్ని వివరములను సేకరించి నమోదు చేయుట, కార్యవర్గము యొక్క సమిష్టి బాధ్యత.

ఎఫ్) వార్షిక నివేదికలను, ఆదాయ వ్యయ పట్టికలను తయారుచేయుట జిల్లాశాఖకు మరియు రాష్ట్రశాఖకు ప్రతి సమావేశ సారాంశమును ఎప్పటికప్పుడు పంపుట మండల / పట్టణ కార్యవర్గము యొక్క సమిష్టి బాధ్యత.

జి) మండల / పట్టణ శాఖ అన్ని విషయములందు జిల్లాశాఖకు లోబడి పనిచేయవలసి యుండును.

హెచ్) మండల / పట్టణశాఖ రూ. 1,000/-లకు మించి ఒకే దఫా ఖర్చు పెట్టవలసి వచ్చినచో ఆ మండల / పట్టణ శాఖ కార్యనిర్వాహక వర్గము యొక్క ఆమోదము పొందవలెను.

ఐ) ప్రాథమిక విభాగములను అజమాయిషీ చేయుట, సలహాలనిచ్చుట, మండలం / పట్టణంలోని ఉపాధ్యాయులను సంఘములో చేర్పించుట కార్యనిర్వాహక వర్గము యొక్క సమిష్టి బాధ్యత.

జె) మండల / పట్టణస్థాయిలో సంఘము యొక్క పై శాఖల ఆదేశములను. ఆశయములను సక్రమముగా అమలు జరుగునట్లు చూడవలసిన బాధ్యత మండల / పట్టణ కార్య నిర్వాహక వర్గముపై ఉన్నది.

కె) ప్రాథమిక సభ్యుల యొక్క సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారమునకు, అందుకు సంబంధించిన వారి దృష్టికి మరియు అన్ని అంశములను జిల్లాశాఖ దృష్టికి తెచ్చుట కార్యనిర్వాహక వర్గము యొక్క బాధ్యత.

**15. జిల్లాశాఖ నిర్మాణము**

జిల్లా కౌన్సిల్, జిల్లా కార్య నిర్వాహక వర్గము, జిల్లా కార్యవర్గము, జిల్లా అత్యవసర కమిటీ విభాగములతో జిల్లాశాఖ ఏర్పడును.

ఎ) **జిల్లా కౌన్సిల్:** అన్ని మండల / పట్టణ శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు కౌన్సిలర్లతో కలపి జిల్లా కౌన్సిల్ ఏర్పడును.

బి) **జిల్లా కార్యనిర్వాహక వర్గము:** జిల్లా కార్యవర్గము మరియు ఆయా మండల / పట్టణ శాఖల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో కలిసి జిల్లా కార్య నిర్వాహక వర్గము ఏర్పడును.

సి) **జిల్లా కార్యవర్గము:** జిల్లా కౌన్సిల్ నందు ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శితో కలిపి ఎన్నుకోబడిన 35 మంది జిల్లా కార్యవర్గముగా ఏర్పడును.

డి) **జిల్లా అత్యవసర కమిటీ:** జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కలిసి జిల్లా అత్యవసర కమిటీగా ఏర్పడును.

మండల / పట్టణ శాఖల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు జిల్లా కౌన్సిలర్లు ప్రతి రెండు సంవత్సరముల కొకసారి జూన్, జూలై, ఆగష్టు మాసాలలో ఆయా జిల్లాలయందు రాష్ట్ర సంఘముచే నిర్దేశించబడిన స్థలము, తేదీ, సమయములందు రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శితో పాటు 35మంది జిల్లా కార్యవర్గ సభ్యులన ఎన్నుకొందురు.

**జిల్లా కార్యవర్గములోని పదవులు:**

| | |
|---|---|
| 1. అధ్యక్షులు | 01 (ఒకటి) |
| 2. ప్రధాన కార్యదర్శి | 01 (ఒకటి) |
| 3. అసోసియేట్ అధ్యక్షులు | 04 (నాలుగు) |

4. మహిళ అసోసియేట్ అధ్యక్షులు 01 (ఒకటి)
5. ఉపాధ్యక్షులు 12 (పన్నెండు)
6. మహిళ ఉపాధ్యక్షులు 02 (రెండు)
7. కార్యదర్శులు 12 (పన్నెండు)
8. మహిళ కార్యదర్శులు 02 (రెండు)

మొత్తము 35 (ముప్పై ఐదు)

**16. జిల్లా కార్యనిర్వాహక వర్గము - బాధ్యతలు**

ఎ) జిల్లా కార్య నిర్వాహక వర్గము 4 నెలల కొకసారి విధిగా సమావేశము కావాల్సియుండును.

బి) తన ఆధీనములో నున్న మండల / పట్టణశాఖలకు మరియు అనుబంధ సంస్థలకు అవసరమగు సలహాలను ఆదేశములను అందజేయుచు అజమాయిషీ చేయుచుండును.

సి) జిల్లాస్థాయిలో సంఘ విధానములను శక్తివంతంగా అమలుజరుగుటకు జిల్లా కార్యనిర్వాహక వర్గము సమిష్టి బాధ్యత వహించును.

డి) రాష్ట్ర కార్యవర్గ అనుమతికి లోబడి ఏ మండల / పట్టణ శాఖ యొక్క విధులు, ప్రత్యక్షముగాగానీ, అడహాక్ కమిటీ ద్వారా గానీ అత్యవసర సమయములందు గానీ అవసరమని భావించిన ఏ సమయంలోనైనా స్వీకరించుటకు జిల్లా కార్య నిర్వాహక వర్గమునకు అధికారము కలదు.

ఇ) మండల / పట్టణ ఆదాయ వ్యయములను, వ్యవహారములను పరిశీలించుటకు పరిశీలకులను గానీ, పరిశీలక ప్రతినిధిని గాని సాధారణ సమయంలో సంవత్సరమునకు ఒకసారి నియమించు అధికారము జిల్లా కార్య నిర్వాహక వర్గమునకు కలదు.

ఎఫ్) జిల్లా కార్యనిర్వాహక వర్గము తన ఆధీన మండల / పట్టణశాఖల యొక్క ఆదాయ, వ్యయ పట్టికను, నివేదికను పరిశీలన చేసి తగు సూచనలు చేయును.

**17. జిల్లా కార్యవర్గము - బాధ్యతలు**

ఎ) జిల్లా కార్యవర్గము 4 నెలలకొకసారి విధిగా సమావేశము కావాల్సియుండును.

బి) జిల్లా కార్యనిర్వాహక వర్గము ఆమోదించిన కార్యక్రమములను అమలు పరుచుట, ఆదాయ వ్యయపట్టికలను తయారుచేయుట, రాబోవు సమావేశములకు ఎజెండాను తయారుచేయుట కార్యవర్గము యొక్క బాధ్యత.

సి) టర్మ్ మొదటి సంవత్సరం పూర్తిగానే ఆ సంవత్సర రాష్ట్ర వాటాను చెల్లించి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి రెండవ సంవత్సరానికి కొనసాగింపు పత్రాన్ని

(Continution Certificate) పొందాలి. లేని యెడల ఆ కార్యవర్గము రద్దు అయినట్లు భావించబడును. ఒకవేళ జిల్లా బాధ్యులు ఆయా వాటాల మొత్తం చెల్లించట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును. బకాయిలు పడినవారు తదుపరి జరుగు ఎన్నికల్లో పోటీ చేయుటకు అనర్హులు.

డి) జిల్లాస్థాయిలోని అన్ని రకముల అభిప్రాయ బేధములను రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ ఆదేశములకు లోబడి జిల్లా కార్యవర్గము పరిష్కరించును.

ఇ) జిల్లా కార్యవర్గము ఎట్టి పరిస్థితులోను జిల్లా కార్య నిర్వాహక వర్గ అనుమతి లేకుండానే ఒకే దఫా రూ. 5,000/- (ఐదువేల రూపాయలకు) మించిన ఖర్చు పెట్టకూడదు. ప్రత్యేక పరిస్థితుల్లో జిల్ల కార్యవర్గము రూ. 5,000/-లు మించి ఖర్చు చేసినచో అలాంటి ప్రతిపాదనను తరువాత జరుగు జిల్లా కార్య నిర్వాహక వర్గము యొక్క ఆమోదము పొందాలి.

ఎఫ్) జరిగిన ఖర్చు వివరములకు సంబంధించిన ఆమోదమును జిల్లా కార్య నిర్వాహక వర్గము నుండి పొందకుండా క్రొత్త ఖర్చులను ప్రతిపాదించరాదు.

జి) జిల్లా కార్య నిర్వాహక వర్గముచే ఆమోదించబడిన ఆదాయ వ్యయపట్టికలను తప్పక రాష్ట్ర కార్యవర్గమునకు పంపవలెను.

హెచ్) మండల / పట్టణ శాఖలకు పంపిన ఆదేశములు మున్నగువాని నకళ్ళను ఎప్పటికప్పుడు రాష్ట్ర సంఘ కార్యాలయమునకు పంపవలెను.

## 18. రాష్ట్ర సంఘ నిర్మాణము

రాష్ట్ర కౌన్సిల్, రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము, రాష్ట్ర కార్యవర్గము అను విభాగములతో రాష్ట్ర సంఘం ఏర్పడును.

అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి ప్రతి రెండు సంవత్సరముల కొకసారి జిల్లా ఎన్నికలు పూర్తిచేసుకొని అక్టోబర్ నెలలో రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము నిర్ణయించిన స్థలము, తేదిల యందు రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు 51 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొందురు

**రాష్ట్ర కార్యవర్గములోని పదవులు:**

1. అధ్యక్షులు 01 (ఒకటి)
2. ప్రధాన కార్యదర్శి 01 (ఒకటి)
3. అసోసియేట్ అధ్యక్షులు 09 (తొమ్మిది)
4. మహిళ అసోసియేట్ అధ్యక్షులు 02 (ఇద్దరు)

| | | |
|---|---|---|
| 5. | ఉపాధ్యక్షులు | 16 (పదహారు) |
| 6. | మహిళ ఉపాధ్యక్షులు | 03 (ముగ్గురు) |
| 7. | కార్యదర్శులు | 16 (పదహారు) |
| 8. | మహిళ కార్యదర్శులు | 03 (ముగ్గురు) |
| | మొత్తము | 51 (యాభై ఒకటి) |

ఎ) **రాష్ట్ర కౌన్సిల్ :** రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిపి రాష్ట్ర కౌన్సిల్ ఏర్పడును.

బి) **రాష్ట్ర కార్యనిర్వాహక వర్గము:** రాష్ట్ర కార్యవర్గము, ఆయా జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో కలిసి రాష్ట్ర కార్యనిర్వాహక వర్గము ఏర్పడును.

సి) **రాష్ట్ర కార్యవర్గము:** రాష్ట్ర కౌన్సిల్ నందు ఎన్నుకొనబడిన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు 51 మందితో రాష్ట్ర కార్యవర్గము ఏర్పడును.

డి) **రాష్ట్ర అత్యవసర కమిటీ:** రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో రాష్ట్ర అత్యవసర కమిటీ ఏర్పడును.

**19. రాష్ట్రకార్యవర్గము - బాధ్యతలు**

ఎ) రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము ఆమోదించిన కార్యక్రమములన అమలు పరుచుట, ఆదాయ వ్యయ పట్టికలను తయారుచేయుట, రాబోవు సమావేశములకు ఎజెండాలను నిర్ణయించుట.

బి) అవసరమైనప్పుడు పరిశీలకులను, ఎన్నికల నిర్వహణాధికారులను, అడహక్ కమిటీలను, ఆదాయ వ్యయములన తనిఖీ చేయు అధికారులను నియమించు అధికారము రాష్ట్ర కార్యవర్గమునకు కలదు.

సి) తన ఆధీన శాఖల మధ్య ఏర్పడు స్పర్థలన ఆయా శాఖలను సంప్రదించి పరిష్కారము చేయు అధికారము రాష్ట్ర కార్యవర్గమునకు కలదు.

డి) రాష్ట్ర కార్యవర్గము ఒకేసారి రూ. 20,000/- (ఇరవైవేల రూపాయలకు) మించిన ఖర్చు చేసినచో తరువాత జరుగు రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము యొక్క ఆమోదము పొందవలెను.

ఇ) రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ నిర్ణయమునకు లోబడి ఏ జిల్లా / మండల / పట్టణశాఖ యొక్క బాధ్యతలనైనను ప్రత్యక్షంగా స్వీకరించు అధికారము రాష్ట్ర కార్యవర్గమునకు కలదు. మండలము / పట్టణము యొక్క బాధ్యతలను ఆ జిల్లాశాఖకు / దఖలు/ పరచు నిర్ణయము తీసుకొను అధికారము కూడా రాష్ట్ర కార్యవర్గమునకు కలదు.

## 20. రాష్ట్ర కౌన్సిల్ - అధికారములు

ఎ) రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ సమావేశ ప్రతిపాదనల మేరకు, సంఘ నియమావళికి మార్పులు, చేర్పులు చేయుట గానీ, పాలసీ విధానమునకు సంబంధించిన నిర్ణయములు గైకొనుటకు గానీ రాష్ట్ర కౌన్సిల్‌కు అధికారము కలదు.

బి) రాష్ట్ర కార్యవర్గముచే తయారు చేయబడిన వార్షిక నివేదిక, సాలుసరి ఆదాయ వ్యయ అంచనాల పట్టికలను, ఆర్థిక విషయములను తనిఖీ రిపోర్టులను పరిశీలించు అధికారము కలిగియుండును.

## 21. రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము - విధులు

ఎ) రాష్ట్ర కౌన్సిల్ యొక్క నిర్ణయములను విజయవంతంగా అమలుపరచుటకు, జరిగిన కార్యక్రమములను పరిశీలించుటకు, నూతన కార్యక్రమాలు చేపట్టుటకు ప్రతి నాలుగ నెలల కొకసారి రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము సమావేశము కావలెను.

బి) రాష్ట్రములోని అన్ని మండల మరియు జిల్లా శాఖలపై, అనుబంధ సంస్థలపై అజమాయిషీ, కంట్రోల్ రాష్ట్ర కార్యనిర్వాహక వర్గమునకు కలదు. ఆధీన శాఖలు తనకు నివేదించిన అంశములపై తీర్పునిచ్చు అధికారము రాష్ట్ర కార్య నిర్వాహక వర్గమునకు కలదు.

సి) సంఘమునకు అవసరమగు ఉద్యోగస్థులను నియమించుటకు, బర్తరఫ్ చేయుటకు గాను, జీత భత్యములన నిర్ణయించుటకును, సర్వీసు నియమములను నిర్ణయించుటకు రాష్ట్ర కార్య నిర్వాహక వర్గమునకు అధికారము కలదు.

డి) సంఘము యొక్క అధికార మాసపత్రికకు సంబంధించిన అన్నిరకముల ఆర్థిక లావాదేవీలు అనగా సేవింగ్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, ఇందిరా వికాసపత్రములు మొదలగునవి. పత్రికా ప్రధాన సంపాదకులు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంయుక్తంగా సమర్పించిన నివేదికను పరిశీలించి ఆమోదించు అధికారము రాష్ట్ర కార్య నిర్వాహక వర్గమునకు కలదు.

## 22. పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ

ఎ) పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ రిజిస్ట్రేషన్ సంఖ్య 1402/1984 ద్వారా రిజిస్ట్రేషన్ చేయబడిన నియమావళికి లోబడి నిర్వహించబడుచున్నది. సంక్షేమ సంస్థ ఛైర్మన్‌గా రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి, అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులుగా వ్యవహరింతురు.

బి) సంక్షేమ సంస్థ ఛైర్మన్, కార్యదర్శి అయిన రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిసి సంక్షేమ సంస్థ జాయింట్ అకౌంట్ నిర్వహించెదరు.

సి) పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంక్షేమ సంస్థకు సంబంధించిన అన్ని రకముల లావాదేవీలు అనగా సేవింగ్ అకౌంట్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, ఇందిరా వికాసపత్రములు మొదలగునవి. రాష్ట్ర అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి సంయుక్తంగా నిర్వహించెదరు.

డి) ప్రతి రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ సమావేశములో సంక్షేమ సంస్థకు సంబంధించిన ఆర్థిక నివేదిక సమర్పించవలయును.

ఇ) పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంక్షేమ సంస్థలో నూతనంగా సభ్యులను చేర్చుకోవడము నిలిపివేయడం జరిగింది.

## 23 గృహ నిర్మాణ సంస్థ

గృహ నిర్మాణ సంస్థ రాష్ట్ర సంఘమునకు లోబడి నిర్వహించబడవలెను.

## 24. ఆర్థిక వనరులు - స్థిర చరాస్థులు

సంఘము యొక్క ఆర్థిక వనరులు ఈ క్రింది విధముగా నుండును. 1. సభ్యత్వం, 2. సంఘము యొక్క అధికారపత్రిక చందాలు, 3. సాధారణ నిధి, 4. విరాళములు, 5. ప్రచురణలు

ఎ) ప్రత్యేక సందర్భములందు నిర్దేశించిన పనుల నిమిత్తము రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము అనుమతితో ఏ శాఖయైనను విరాళములు ప్రోగు చేయవచ్చును. అట్లు సేకరించిన విరాళములను ఆ శాఖలో నిర్దేశించిన పనులకు మాత్రమే ఆ కార్య నిర్వాహక వర్గ పదవీ కాలములోపుగానే సాధ్యమైనంత వరకు ఖర్చు పెట్టవలసి యుండును. ఖర్చుకాని మొత్తమును మరుసటి సంవత్సరము ఖాతాకు జమ చేయవలసియుండును. తదుపరి కార్య నిర్వాహక వర్గము కూడా ఆ పైకమును ఆ పనుల నిమిత్తమే ఖర్చు పెట్టవలసియుండును. ఖాతాల మార్పిడి విషయంలో రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము యొక్క అనుమతిని పొందవలసి యుండును.

బి) సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు మొదలగునవి మరియు అకౌంట్స్ సమిష్టిగా నిర్వహించవలెను.

సి) కౌన్సిల్ సమావేశమునకు గానీ, కార్య నిర్వాహక వర్గ సమావేశమునకు గానీ, తాను అవసరమని భావించినపుడు గానీ అధ్యక్షుని కోరిక ప్రకారం గానీ, అందుకు సంబంధించిన వారిలో నాల్గవ వంతు సభ్యులు కోరినగానీ, కార్యవర్గముచే అంగీకరించబడిన తేదీలలో సమావేశములు నిర్వహించు బాధ్యత ప్రధాన కార్యదర్శిది. అన్ని సమావేశములకు అధ్యక్షునితో సంప్రదించి ఎజెండా తయారుచేయు బాధ్యత ప్రధాన కార్యదర్శిది. అన్నిస్థాయిల్లో కార్య నిర్వాహక వర్గము చేసిన తీర్మానములు అమలుపరచుటకు కృషి చేయుట, నిర్వహించబడని కార్యక్రమములను అధ్యక్షుని సహకారముతో నివేదికను తయారుచేసి కార్య నిర్వాహక వర్గ సమావేశములోను

ఆయా స్థాయి కౌన్సిల్ సమావేశములోను ఆమోదమునకు ప్రధాన కార్యదర్శి సమర్పించవలెను.

డి) రాష్ట్ర కార్య నిర్వాహక వర్గముచే ప్రచురించబడు ప్రచురణలు, బులిటెన్‌లు, పత్రికకు సంబంధించిన అమ్మకములన్ని రాష్ట్ర సంఘమునకే చెందును.

ఇ) సంఘము యొక్క ఏ స్థాయి యొక్క స్థిరచరాస్థులైనను రాష్ట్ర సంఘము యొక్క ఆస్థిగా పరిగణింపబడును.

ఎఫ్) స్థిర ఆస్థులు కౌలుకిచ్చుట గానీ, స్థిర చరాస్థుల అమ్మకము చేయుట గానీ, రాష్ట్ర సంఘము యొక్క ఆధీన శాఖలలో ఏ స్థాయిలోనివి అయినను రాష్ట్ర కార్య నిర్వాహక వర్గమునకు మాత్రమే అధికారము కలదు.

## 25. ఆఫీసు బేరర్లు - వారి విధులు

ఎ) **అధ్యక్షులు:** సంఘము యొక్క ఏ స్థాయిలోని అధ్యక్షుడైనను ఆస్థాయిలోని కార్యవర్గ, కార్య నిర్వాహక వర్గ, కౌన్సిల్ మరియు ఇతర సమావేశములకు అధ్యక్షత వహించును. అత్యవసర పరిస్థితులలో సంఘము యొక్క నియమావళిననుసరించి అన్నిరకముల విషయములను, అసాధారణ విషయములను కార్య నిర్వాహక వర్గ సమావేశ అనుమతికి లోబడి చర్చ గైకొనవచ్చును. ఆ శాఖ యొక్క అన్ని రకముల కమిటీలకు ఎక్స్ అఫీషియో అధ్యక్షునిగా వ్యవహరించవచ్చును. సమావేశములందు అవసరమైన సమయములందు మాత్రమే తన ఓటు వినియోగించుచుండును.

బి) **ప్రధాన కార్యదర్శి:** అధ్యక్షుని సూచనలననుసరించి సంఘము యొక్క అన్ని రకముల రిజిష్టరులను, రికార్డులను నిర్వహించును. తన శాఖకు ఆర్థిక సంబంధమైన అన్ని విషయములకు అతడు బాధ్యుడు. ప్రధాన కార్యదర్శియే కోశాధికారిగా వ్యవహరించును.

సి) **అసోసియేట్ అధ్యక్షులు / అధ్యక్షురాలు:** అధ్యక్షులు లేని సమయంలో మరియు అధ్యక్షులు రాజీనామా చేసినప్పుడు తిరిగి ఎన్నుకొను వరకు అసోసియేట్ అధ్యక్షులు / అధ్యక్షురాలు వరుస క్రమముల ననుసరించి అధ్యక్షుని బాధ్యత నిర్వహించును. మరియు అన్ని విధులలో అధ్యక్షునికి సహకరించును.

డి) **ఉపాధ్యక్షులు / మహిళా ఉపాధ్యక్షురాలు:** అధ్యక్షులు కోరిన సందర్భములో కోరిన విధముగా అన్ని స్థాయిలలో అధ్యక్షునితో సహకరించుట. ఏ స్థాయిలోనైనను అధ్యక్షులు, అసోసియేట్ అధ్యక్షులు లేనప్పుడు అధ్యక్షుని విధులు నిర్వహించును. ఎక్కువమంది ఉపాధ్యక్షులు / ఉపాధ్యక్షురాండ్రు ఉన్న సందర్భమున వరుస క్రమమును బట్టి బాధ్యతలు నిర్వహింతరు.

మండల / పట్టణ / జిల్లా/ రాష్ట్రశాఖల ప్రధాన కార్యదర్శులు మండల స్థాయిలో రూ.

500/-లు, జిల్లాస్థాయిలో రూ. 5,000/-లు, రాష్ట్రస్థాయిలో రూ. 10,000/- నగదుగా తమ దగ్గర ఉంచుకొనే అధికారము కలదు. అంతకుమించిన డబ్బు సంఘము యొక్క సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలో జమ చేయవలయును. మండల/పట్టణ / జిల్లా / రాష్ట్ర స్థాయిలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంయుక్తంగా బ్యాంకు ఖాతాను నిర్వహించవలెను.

ఇ) **కార్యదర్శులు/మహిళా కార్యదర్శులు:** ప్రధాన కార్యదర్శి లేని సమయములో మరియు ప్రధాన కార్యదర్శి రాజీనామా చేసినప్పుడు తిరిగి ఎన్నుకొను వరకు కార్యదర్శి / మహిళా కార్యదర్శి వరుస క్రమము ననుసరించి ప్రధాన కార్యదర్శి బాధ్యత నిర్వహించెదరు. మరియు అన్ని విధులలో ప్రధాన కార్యదర్శికి సహకరించవలయును.

## 26. సమావేశముల ఏర్పాటు చేయుటకు నోటీసులు - కోరమ్

ఎ) మండల/పట్టణ కార్యవర్గ, కార్య నిర్వాహక వర్గ సమావేశములకు మరియు సర్వసభ్య సమావేశములకు సాధారణ పరిస్థితులలో 7 రోజులకు ముందుగానీ, అత్యవసర పరిస్థితులయందు 3రోజుల ముందుగానీ నోటీసు ద్వారా తెలియజేయబడవలెను. మొదటి సమావేశమునకు మొత్తము సభ్యులలో మూడింట ఒకవంతు మంది హాజరు కావలెను. వాయిదా పడ్డ సమావేశమునకు కనీస సభ్యుల సంఖ్య పాటించనవసరం లేదు.

బి) జిల్లా కార్యవర్గ సమావేశములు / కార్య నిర్వాహక వర్గ సమావేశములు / అత్యవసర కమిటీ సమావేశములు / కౌన్సిల్ సమావేశములు సాధారణ పరిస్థితులలో 15 రోజుల నోటీస్‌తోనూ, అత్యవసర పరిస్థితులలో 7 రోజుల ముందు నోటీస్‌తో జరుపవలెను. మొత్తము సభ్యులలో మూడింట ఒకవంతు సభ్యులు హాజరు కావలెను. వాయిదా పడ్డ సమావేశమునకు కనీస సభ్యుల సంఖ్య పాటించనవసరం లేదు.

సి) రాష్ట్ర కార్యవర్గ సమావేశములు / కార్య నిర్వాహక వర్గ సమావేశములు / అత్యవసర కమిటీ సమావేశములు / కౌన్సిల్ సమావేశములు సాధారణ పరిస్థితులలో 15 రోజుల నోటీస్‌తోనూ, ప్రత్యేక పరిస్థితులలో 7 రోజుల ముందు నోటీస్‌తోను జరుపవలెను. మొత్తము సభ్యులలో మూడింట ఒకవంతు సభ్యులు హాజరు కావలెను. వాయిదా పడిన సమావేశమునకు కనీస సభ్యుల పరిమితి పాటించనవసరం లేదు.

## 27. సవరణలు

రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ సమావేశము ప్రతిపాదించిన సంఘ నియమావళి సవరణలు రాష్ట్ర కౌన్సిల్‌లో హాజరైన మెజారిటీ కౌన్సిలర్ల ఆమోదంతో సవరణ చేయవలయును.

## 28. క్రమశిక్షణ చర్యలు తీసుకొను విధానము

ఎ) ప్రాథమిక సభ్యుడు గానీ, ఏ స్థాయిలోని ఆఫీసు బేరర్ గానీ, ఈ క్రింది కారణములకు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినట్లుగా భావించి క్రమశిక్షణ చర్య తీసుకొనబడును.

1. ఇంకొక ఉపాధ్యాయ సంఘములో లేదా క్యాడరు వారి సంఘములో చేరుట.

2. సంఘమిచ్చిన కార్యక్రమములన అమలు పరచకపోవుట.

3. సంఘ నిధులను దుర్వినియోపరుచుట.

4. సంఘ సభ్యులకు నష్టము కల్గించు పనులు చేయుట.

5. సంఘ ప్రతిష్టకు భంగకరమగు పనులు చేయుట.

6. పదవీ దుర్వినియోగానికి పాల్పడుతూ అవినీతిని ప్రోత్సహించుట.

బి) క్రమశిక్షణ చర్యలు అనగా సంఘములో నిర్వహిస్తున్న ఏస్థాయి పదవి అయినను అట్టి పదవినుండి తొలగించుట, సంఘము నుండి సస్పెండ్ చేయుట, ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించుట మొదలగునవి.

సి) ప్రాథమిక సభ్యుడు క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినప్పుడు సంబంధిత మండల కార్యవర్గము సిఫార్సు మేరకు ఆయా జిల్లాల కార్యవర్గము క్రమశిక్షణ చర్య గైకొనబడును.

డి) మండలస్థాయిలో పదవీ బాధ్యతలు చేపడుతున్నవారు క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినప్పుడు అట్టి బాధ్యులపై సంబంధిత జిల్లా కార్యవర్గము సిఫార్సు మేరకు రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము క్రమశిక్షణ చర్య గైకొనబడును.

ఇ) జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో పదవీ బాధ్యతలు చేపడుతున్నవారు క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినప్పుడు అట్టి బాధ్యులపై రాష్ట్ర కార్య నిర్వాహక వర్గము క్రమశిక్షణ చర్య గైకొనబడును.

ఎఫ్) ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టి.ఎస్.కు సంబంధిచిన ప్రాథమిక సభ్యులు / మండల కార్యవర్గ సభ్యులు / జిల్లా కార్యవర్గ సభ్యులు / రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర సంఘముతో గానీ, ఒకరి మధ్య ఒకరికి వచ్చిన సంఘమునకు సంబంధించిన మండల / జిల్లా / రాష్ట్ర ఎన్నికల వివాదాములలోను, మండల / జిల్లా / రాష్ట్రశాఖలచే చేపట్టబడిన క్రమశిక్షణ చర్యలైన సంఘ బహిష్కరణ / సంఘము నుండి కొన్ని సంవత్సరముల వరకు సస్పెండ్ విషయములలోనూ, మండల / జిల్లా / రాష్ట్ర స్థాయిలలో సంఘమునకు సంబంధించిన ఆస్తుల విషయంలోను న్యాయ వివాదములు ఏర్పడిన హైదరాబాద్ సివిల్ కోర్టులో మాత్రమే దావా వేయాలి.

జి) ఏ విషయములోనైనా సంఘము పైన, సంఘము తీసుకొనిన నిర్ణయాల పైన దావా వేసి ఓడిపోయినవారు, ఆ దావా విషయంలో సంఘము చేసిన ఖర్చును భరించవలయును.

హెచ్) సంఘ శ్రేయస్సుకు భంగం కలిగించినట్లు భావించినా, సంఘ ఉనికికి ప్రమాదకరంగా వ్యవహరించినట్లు భావించినా అట్టి ప్రాథమిక సభ్యులు / మండల / జిల్లా / రాష్ట్ర

కార్యవర్గములోని ఏ స్థాయి పదవిలోనున్న జిల్లా / రాష్ట్ర కౌన్సిలర్లను అత్యవసరమని భావించినచో ఎలాంటి నోటీసుతో నిమిత్తం లేకుండా సంఘ నియమావళి నిబంధనలు 28 (సి), (డి), (ఇ) కాదని సంఘం నుండి సస్పెండ్/ తొలగించు విశేషాధికారము రాష్ట్ర అధ్యక్షునికి కలదు.

జె) ప్రాథమిక సభ్యుడు, మండల, జిల్లా రాష్ట్ర బాధ్యులు పై క్రమశిక్షణా చర్యలు గైకొను సందర్భములో వారికి వ్రాతపూర్వకంగా నోటీసును రిజిష్టర్ పోస్టు ద్వారా పంపి, వారి సంజాయిషీ ఇచ్చుటకు 10రోజుల సమయం ఇవ్వాలి. రిజిష్టర్ పోస్టు రశీదును భద్రపరచాలి.

## 29. రిజిష్టరులు, రికార్డులు

ఎ) **ప్రాథమిక విభాగము:** పాఠశాలలు, అందులోని పోస్టుల వివరములు తెలుపు రిజిష్టరు పుస్తకము మరియు ఉత్తర ప్రత్యుత్తరములు

బి) **మండల / పట్టణ శాఖ:** అన్ని ప్రాథమిక విభాగములకు సంబంధించిన అన్ని వివరములు తెలుపు రిజిష్టర్ అన్ని ప్రాథమిక విభాగముల యందలి ప్రాథమిక సభ్యుల వివరములు తెలుపు రిజిష్టర్, మినిట్స్ పుస్తకము మరియు ఉత్తర ప్రత్యుత్తరముల ఫైళ్ళు, మండలస్థాయిలో పరిష్కరింపబడవలసిన సమస్యల రిజిష్టరు, క్యాష్ పుస్తకము, ఓచరు ఫైలు, సేవింగ్స్ బ్యాంకు పాస్‌బుక్, విరాళములు ఇతరములైన రాబడుల రిజిష్టర్.

సి) **జిల్లాశాఖ:** జిల్లా కౌన్సిలర్లు మరియు కార్యనిర్వాహక వర్గ సభ్యుల వివరములు తెలసు రిజిష్టర్. జిల్లాలోని అన్ని మండల శాఖల వివరములు తెలుపు రిజిష్టర్. జిల్లాలోని అన్ని మండల కార్యవర్గ / కార్య నిర్వాహక వర్గ సభ్యుల వివరములు తెలిపే రిజిష్టర్, మినిట్స్ పుస్తకము, జిల్లాస్థాయిలో పరిష్కరింపబడవలసిన సమస్యల రిజిష్టర్, క్యాష్ బుక్, ఓచరు ఫైలు, ప్రభుత్వ ఉత్తర్వుల ఫైళ్ళు, జిల్లాలోని కేడర్ ఉపాధ్యాయుల సమగ్ర సీనియారిటీ జాబితాలు, బదిలీల ఫైలు, పదోన్నతుల ఫైలు, రాయబారముల ఫైలు, సర్క్యులర్ ఫైలు, సమావేశములకు హాజరైన సభ్యుల వివరములు తెలుపు హాజరు రిజిష్టరు మొదలగునవి.

డి) **రాష్ట్రశాఖ:** రాష్ట్ర కౌన్సిలర్లు / కార్య నిర్వాహక వర్గ సభ్యుల వివరములు తెలుపు రిజిష్టర్, సమావేశముల మినిట్స్ రిజిష్టర్, 22(సి)లో పేర్కొన్న ఫైళ్ళు, రిజిష్టర్, ప్రాతినిధ్యములు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల ఫైళ్ళు రాష్ట్రస్థాయిలో నిర్వహించబడవలెను.

## 30 ఎన్నికల ట్రిబ్యునల్

ఎ) జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శితో పాటు ముగ్గురు మండలశాఖల అధ్యక్షులతో కూడిన జిల్లా ఎన్నికల ట్రిబ్యునల్ మండల ఎన్నికల్లో వచ్చిన వివాదములు

పరిష్కరించును.

బి) రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో పాటు ముగ్గురు జిల్లా అధ్యక్షులతో కూడిన రాష్ట్ర ఎన్నికల ట్రిబ్యునల్ జిల్లాస్థాయి ఎన్నికల్లో వచ్చిన వివాదములు పరిష్కరించును.

సి) జిల్లా ఎన్నికల ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయు ఫిర్యాదుదారు రూ. 2,000/- లను డిపాజిట్ చెల్లించవలయును.

డి) రాష్ట్ర ఎన్నికల ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయు ఫిర్యాదుదారు రూ. 5,000/- లను డిపాజిట్ చెల్లించవలయును.

ఇ) ఫిర్యాదుదారు చేసిన ఫిర్యాదు సంబంధిత ఎన్నికల ట్రిబ్యునల్‌చే తిరస్కరించబడిన డిపాజిట్ డబ్బు తిరిగి ఇవ్వబడదు.

## 31. సాధారణ విషయములు

ఎ) ఏ ఆఫీస్ బేరర్ అయినను మండల / పట్టణ / జిల్లా / రాష్ట్రస్థాయిలలో ఆ విభాగము నుండి బదిలీ / పదవీ విరమణ అయిన సందర్భములో అతడు / ఆమె నిర్వహించు పదవి తక్షణమే కోల్పోవును.

బి) వరుసగా ఏ మూడు సమావేశములకు హాజరు కాని పక్షములో ఏస్థాయి పదవినైనను నిర్వహిస్తున్న సభ్యుడు తన పదవిని కోల్పోవును. సభ్యుని అభ్యర్థనపై ప్రత్యేక పరిస్థితులందు కార్య నిర్వాహక వర్గము మినహాయింపు ఇవ్వవచ్చును.

సి) పదవీ విరమణ చెందిన మండల / పట్టణ / జిల్లా / రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆ పర్యాయముతో జరుగు ఆయా స్థాయిలలోని కార్య నిర్వాహక వర్గ సమావేశములకు ఆహ్వానితులు.

డి) ఏ స్థాయిలోనైనను అధ్యక్షులు మినహా ఏ బాధ్యుని యొక్క రాజీనామాయైనను అధ్యక్షులు ఆమోదించాలి. అధ్యక్షుని రాజీనామాను ఆ స్థాయిలోని కార్య నిర్వాహక వర్గము ఆమోదించాలి.

ఇ) మండల అధ్యక్షులు లేక ప్రధాన కార్యదర్శి పదవులు ఖాళీయైన మండల సర్వసభ్య సమావేశము ద్వారాను, జిల్లా / రాష్ట్ర అధ్యక్ష లేదా ప్రధాన కార్యదర్శి పదవులు ఖాళీయైన జిల్లా / రాష్ట్ర కౌన్సిల్ ఎంపిక ద్వారా జరగాలి.

ఎఫ్) సంఘ కార్యక్రమములకు ఒక పర్యాయము అనగా సాధారణముగా రెండు సంవత్సరములు అనగా మొదటి సంవత్సరము జనవరి నుండి రెండవ సంవత్సరం డిసెంబర్ వరకు.

జి) ఆఫీసు బేరర్లు తమ ఎన్నికలు జరుగు వరకు సామాన్యముగా పదవిలో నుందురు.

## 32. PRTU TS ఎన్నికల నియమావళి

1. PRTU TS నందు నాలుగు స్థాయిలలో అనగా ఎ. ప్రాథమిక విభాగము, బి) మండల / పట్టణ శాఖ, సి) జిల్లాశాఖ, డి) రాష్ట్ర సంఘ ఎన్నికలు రహస్య ఓటింగ్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించబడతాయి.

## 2. ఎన్నికల నిబంధనలు

ఎ) PRTU TS లోని రాష్ట్రశాఖ పదవీ కాలము రెండు సంవత్సరములు. మండల / పట్టణ మరియు జిల్లా శాఖల ఏస్థాయి పదవికైనను పదవీ కాలము రెండు సంవత్సరములు.

బి) పోటీ చేయు అభ్యర్థులు విధిగా వరుసగా రెండు పర్యాయములు అనగా 4 సంవత్సరముల ప్రాథమిక సభ్యత్వం కలిగియుండాలి.

సి) ఏస్థాయికి పోటీచేసే అభ్యర్థి అయినా విధిగా "పంచాయతీరాజ్ ఉపాధ్యాయ" సంఘ అధికార మాసపత్రికకు జీవిత చందాదారుడై ఉండాలి.

డి) పోటీ చేయు అభ్యర్థి సంఘమునకు ఎలాంటి బకాయిలు పడి ఉండరాదు. బకాయి పడినవారు మండల, జిల్లా, రాష్ట్ర ఎన్నికల్లో పాల్గొనుటకు అనర్హులు.

ఇ) సంఘ నియమావళికి లోబడి జిల్లాశాఖచే జారీ చేయబడిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ప్రాథమిక విభాగము, మండల / పట్టణ శాఖ ఎన్నికలు నిర్వహించాలి. రాష్ట్ర సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారము జిల్లా మరియు రాష్ట్ర ఎన్నికలు నిర్వహించాలి.

ఎఫ్) ఒక పదవిలో నుండగా మరొక పదవికి ఎన్నిక కాబడినచో మొదటి పదవి రద్దయినట్లుగా భావించబడును.

జి) సంఘ నియమావళి ననుసరించి ఆయా స్థాయిలలో ఖాళీ అయిన పదవులను (30) రోజులలోగా భర్తీ చేయాలి.

హెచ్) మండల / పట్టణ / జిల్లా మరియు రాష్ట్ర కార్యవర్గాలలో అధ్యక్ష / ప్రధాన కార్యదర్శుల మధ్య వివాదం ఏర్పడిన సంబంధింత శాఖ అధ్యక్షునిదే తుది నిర్ణయం.

## 3. మండల / పట్టణ శాఖ, జిల్లాశాఖ, రాష్ట్ర సంఘ ఎన్నికల నిర్వహణ నందు ఎన్నికల అధికారి క్రింది అంశములను విధిగా పాటించాలి:

ఎ) ఎన్నికల తేది, ప్రదేశము, సమయము ప్రకటించాలి.

బి) ఎన్నికలు జరుగు పదవుల వివరములు ప్రకటించాలి.

సి) నామినేషన్ల స్వీకరణ, ప్రదేశము, సమయము ప్రకటించాలి.

డి) సంఘ నియమావళి ననుసరించి నామినేషన్ పత్రాల పరిశీలన, సమయము ప్రకటించాలి.

ఇ) నామినేషన్ల ఉపసంహరణ సమయము ప్రకటించాలి.

ఎఫ్) నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హులైన పోటీచేయు అభ్యర్థుల జాబితా ప్రకటించాలి.

జి) ఎన్నికలు అనివార్యమైన ఎన్నికల సమయం ప్రకటించాలి.

హెచ్) ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటించాలి.

ఐ) ఎన్నిక కాబడిన మరియు నామినేట్ కాబడిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారము చేయించవలెను.

జె) మండల / పట్టణశాఖలో పోటీచేయు అభ్యర్థుల నుండి రూ. 100/-లు, జిల్లాస్థాయిలో రూ. 500/-లు, రాష్ట్రస్థాయిలో రూ. 1000/-లు తీసుకొని నామినేషన్ ఫారములు ఇవ్వాలి.

కె) నామినేషన్ రుసుము ఎన్నికలు ఏర్పాటు చేసిన సంబంధిత శాఖ ప్రధాన కార్యదర్శికి అందజేయాలి.

ఎల్) ఎన్నికల అధికారి మరియు పరిశీలకుల రవాణా భత్యములు ఎన్నికలు ఏర్పాటు చేసిన ప్రధాన కార్యదర్శి నుండి పొందాలి.

ఎం) ఎన్నిక కాబడిన మరియు నామినేట్ కాబడిన అభ్యర్థుల జాబితా సంబంధిత శాఖ ప్రధాన కార్యదర్శితోపాటు, పైశాఖల ప్రధాన కార్యదర్శులకు అందజేయాలి.

ఎన్) ఎన్నికల్లో పదవికి పోటీ చేసిన అభ్యర్థులకు సమానముగా ఓట్లు వచ్చినచో "టాస్" ద్వారా ఎంపిక జరపాలి.

**4. ప్రాథమిక విభాగము :**

మండల శాఖ పక్షాన ప్రాథమిక విభాగము కార్యదర్శిని ప్రతి రెండు సంవత్సరముల కొకసారి ఎన్నుకొందురు. ఈ విభాగము సంఘ నియమావళి నిబంధన 2 (హెచ్) ప్రకారము ఏర్పడును.

**5. మండల / పట్టణ శాఖల ఎన్నికలు - నిర్వహణ:**

ఎ) మండల / పట్టణ శాఖల అధ్యక్షులను సంప్రదించి, మండల పరిధిలోని సభ్యత్వం రూ. 100/- పొంది సభ్యుల జాబితాలు మండల / పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి సిద్ధం చేయాలి.

బి) జిల్లా ప్రధాన కార్యదర్శిచే సభ్యుల జాబితా ఆమోదించబడిన తరువాత సభ్యత్వం పొందిన సభ్యులు పోటీకి మరియు ఓటు వేయటానికి అర్హులు.

సి) సభ్యుల జాబితాను కౌంటర్ ఫైల్‌తో సహా సరిచూసుకొని జిల్లా, రాష్ట్ర వాటాల మొత్తం ప్రతి సభ్యునికి రూ. 60/- చొప్పున మండలశాఖ నుండి స్వీకరించి జిల్లా ప్రధాన కార్యదర్శి రసీదు ఇవ్వాలి.

డి) మండల / పట్టణశాఖ సభ్యుల జాబితా నాలుగు ప్రతులు మండల / పట్టణ శాఖల ప్రధాన కార్యదర్శి సిద్ధం చేసి జిల్లా ప్రధాన కార్యదర్శిచే ఆమోదం పొందాలి. ఒక ప్రతిని రాష్ట్ర సంఘమునకు, ఒక ప్రతిని జిల్లాశాఖకు, ఒకటి నోటీసు బోర్డుపై, ఒకటి ఎన్నికల అధికారికి సమర్పించాలి.

ఇ) మండల/ పట్టణశాఖల ఎన్నికల అధికారులను, పరిశీలకులను జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నికల తేదీకి కనీసం 07 రోజుల ముందు నియమించాలి.

ఎఫ్) సర్వసభ్య సమావేశము, తేదీ, స్థలము మరియు ఎన్నికల నోటిఫికేషన్, జిల్లా అధ్యక్షుని అనుమతితో, జిల్లా ప్రధాన కార్యదర్శి జారీ చేయాలి.

జి) మండల / పట్టణములోని సంఘ ప్రాథమిక సభ్యులు ఎన్నికల నియమావళి 5 (బి) నకు లోబడి మండల / పట్టణశాఖ ఎన్నికలకు ఓటర్లు.

హెచ్) మండల / పట్టణ శాఖ ఏడుగురు (07) కార్యవర్గముతో పాటు కౌన్సిలర్లను ఎన్నుకోవాలి.

ఐ) మండల / పట్టణ శాఖకు పోటీచేయు అభ్యర్థులకు మండల / పట్టణ ఓటర్ల జాబితా నుండి ఒకరు ప్రతిపాదించగా మరొకరు బలపరచాలి.

**6. జిల్లాశాఖల ఎన్నికల నిర్వహణ**

ఎ) జిల్లా శాఖ అధ్యక్షుని అనుమతితో జిల్లాలోని సభ్యత్వములో రాష్ట్ర వాటా ఒక్క సభ్యునికి రూ. 35/- చొప్పున డిమాండ్ డ్రాఫ్ట్‌తో సహా అన్ని మండలాల సభ్యత్వ జాబితాలు, సభ్యత్వ కౌంటర్ ఫైల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి అందజేయాలి.

బి) రాష్ట్ర అధ్యక్షుని అనుమతితో జిల్లా కౌన్సిలర్ల జాబితాను ఆమోదించి, ఎన్నికల అధికారులను మరియు పరిశీలకులను ఎన్నికల తేదీకి కనీసం 15 రోజుల ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియమించాలి మరియు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలి.

సి) జిల్లా కౌన్సిల్‌లో ఆ జిల్లాలోని మండలశాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కౌన్సిలర్లందరు ఓటర్లు.

డి) జిల్లా కౌన్సిల్ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శితోపాటు, జిల్లా కార్యవర్గమును ఎన్నుకోవాలి.

ఇ) జిల్లాస్థాయి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు మండల / పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులలో ఒకరు ప్రతిపాదించగా మరొకరు బలపరచాలి.

## 7. రాష్ట్ర సంఘం ఎన్నికల నిర్వహణ:

ఎ) రాష్ట్ర అధ్యక్షుని అనుమతితో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కౌన్సిలర్ల జాబితా ప్రకటించాలి.

బి) రాష్ట్ర ఎన్నికల నిర్వహణ నిమిత్తము కనీసం 15 రోజుల ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికల అధికారిని, పరిశీలకులను నియమించాలి. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలి.

సి) రాష్ట్ర కౌన్సిల్‌తో పాటు మొదటి రోజునే ఎన్నికల కార్యక్రమములో భాగమైన నామినేషన్ల స్వీకరణ నుండి పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన వరకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి.

డి) రెండవ రోజు ఎన్నికల ప్రక్రియ రహస్య ఓటింగ్ ద్వారా నిర్వహించాలి. ఉదయం 10:00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం కావాలి.

ఇ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లాలో ఎన్నుకోబడిన జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర సంఘ ఎన్నికల్లో ఓటర్లు.

ఎఫ్) రాష్ట్ర సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో కలిపి 51 పదవులకు ఎన్నికలు జరుగుతాయి.

జి) పోటీచేయు అభ్యర్థులకు ఓటర్ల జాబితాలోని జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ప్రతిపాదించుట గానీ, బలపరచుట గానీ చేయాలి.

హెచ్) ఎన్నికైన రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో కలిపి ఎన్నికైన 51 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులచే ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారము చేయించవలెను.

ఐ) రాష్ట్ర సంఘ ఎన్నికలు నిర్వహణలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధ్యక్షులు ఎన్నికల అధికారులకు, పర్యవేక్షకులకు పూర్తి సహాయ సహకారములను అందజేసి, ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహింపబడుటకు సహకరించాలి.

జె) సంఘ గౌరవం దృష్టియందుంచుకొని ఎన్నికల నిర్వహణ సమయంలో ఎలాంటి అవకతవకలకు ఎవరైనను పాల్పడకుండా యుండునట్లు మరియు శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా యుండుటకు గాను రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నికల రోజున జిల్లా కార్యవర్గ సభ్యుల సహాయ సహకారములు తీసుకొనవచ్చును.

కె) ఎన్నికల అధికారి ఎన్నికైన అభ్యర్థుల జాబితాను రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శికి తన నివేదికతో పాటు అందజేయాలి.

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT
## SERVICE ASSOCIATION PANCHAYATI RAJ TEACHERS UNION ANDHRA PRADESH, HYDERABAD RECOGNITION - GRANTED EDUCATION (H) DEPARTMENT

GO.Ms.No.604 Dt. 20-5-1978

Read the following:

From the President - Panchayati Raj Teachers Union A.P. Hyderabad representation, dt. 12-7-77 and 4-3-1978.

**ORDER:**

Government thereby accord recognition to the Panchayat Raj Teachers' Union A.P. Hyderabad subject to the condition laid down in rule 3 of the Andhra Pradesh Civil Service Association (Recognition of Service Associations) Rules 1962 and subject to rules or instruction which may here after be brought in force in respect of such associations of Government employees. The bye-laws of the Associations are appended to this order.

2. The AssociatiSn shall submit its representations to the Secretary to the Government, Education Department and shall also communicate to Government promptly any change in the By-laws also changes in its name and address and head quarters.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**K.M. AHMAD**

Secretary to Government

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

LEAVE - SPECIAL CASUAL LEAVE to the Office bearers of the Units in the Disricts of employees Association represented on the Joint Staff Council for Teachers - Sanction of Orders Issued.

### GENERAL ADMINISTRATION (SER. WEL) DEPARTMENT

GO.Ms.No. 638 Dt.30-12-1983

Read the following:

1. GO.Ms.No. 375, GA. (Poll.B) Dept, dated 28-3-1963.
2. GO.Ms.No 1079, G.A (Poll.B) Dept, dated 26-9-1964
3. G.O.Ms.No 555 G.A. (Ser.F) Dept, dated 3-6-1972.
4. G.O.Ms.No 408, G.A. (SW) Department dated 23-8-1982.
5. From the General Secretary Panchayati Raj Teachers' Union, A.P. Hyderabad letter dated 1-2-1983.

****

**ORDER:**

The Panchayati Raj Teachers' Union, A.P. have requested for sanction of 21 days Special Casual Leave to the Members of their Association who represented in the Joint Staff Council for Teachers, as similar concession is available the members of Service Association, who are represented on the A.PC.S. J.S.C.

The Government have examined the request and decided to agree as a very special case, to sanction Special Casual Leave not exceeding 21 days in a calender year to the two principal office bearers of the Panchayati Raj Teachers' Union, A.P. who represented in the Union on the Joint Staff Council for Teachers, and orders already issued in references 1 to 3rd shall be applicable to them also

The Government also direct that the grant of Special Casual Leave is subject to the conditions:

1 That this Special Casual Leave not exceeding 21 days will include and not be in addition to any special leave allowed for sports and Cultural activities and

2. That the competent authority shall have the discretion to with-hold the grant of Special Casual Leave cannot be granted.

Necessary amendments to Annexure VII to the fundamental rules in this regard will be issued by Finance Department separately.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**G.V. RAMAKRISHNA**

Chief Secretary to. Government

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Andhra Pradesh Civil Services Joint Staff Council - Reconstitution - Orders -Issued.

**GENERAL ADMINISTRATION (SER.WEL) DEPARTMENT**

**G.O Ms No 303** **Dt. 22-06-1994**

**Read the following.**

1. G.O.Ms.No 585, Genl.Admn. Deptt. Dt. 15-5-1961.
2. G O.Ms.No. 904, Genl.Admn. Deptt. Dt. 3-8-1961
3. G.O.Ms.No 569, Genl.Admn. Deptt. Dt. 15-10-1980.
4. GO Ms No 716, Genl.Admn. Deptt. Dt. 26-12-1992.
5. G.O.Ms.No 439, G.A (SW) Deptt. Dt. 16-8-1993.
6. From PR Teachers Union, A.P. Lr.No.7/94-95, Dt. 19-1-1994.

***

**ORDER:**

In the G O 4th read above with G.O. 5th read above, the constitution of A.P. Civil Services Joint Staff Council (State Level) was reviewed and reconstituted with 28 members (14 members on official side and 14 members on the staff side. The 14 members on the staff side are represented by the 41 recognised Non-Gazetted Service Associations divided into 14 groups, each group comprising of 1/2/4/5 recognised service Associations and the term of office of the members on the staff side is one year. The A.P Panchayat Raj Teachers Union are given membership on rotation basis, vide item (d) in group II under Rule 3 on the staff side.

2. The Panchayati Raj Teachers' Union Andhra Pradesh, vide their letter last read above, have represented to accord permanent membership to their union, with cogent reasons

3. Therefore, Government hereby accord permanent membership to Panchayati Raj Teachers' Union Andhra Pradesh along with other six permanent members, viz., A.P.N.GOs Association, T.N.G.Os Union A.P. Secretariat Association, A. P. Govt. Class IV Employees Central Association. The A.P. State Teachers Union and A P Govt vehicle Drivers Central Association / Twin Cities A. P. Govt. Drivers Association by increasing the staff side membership to 15 and " thereby increasing the membership on the Joint Staff Council to 30 .

4 Accordingly, amendments to the Constitution of A P.C.S., J.S.C., appended to the GO 4th read as amended through the GO 5th read above, are issued, as set-forth in the annexure to this order.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**K. JAYABHARATH REDDY**

Chief Secretary to Government

**ANNEXURE**

Amendments to Constitution of the A.PC.S. J.S.C.

1. For Rule 1, the following shall be substituted.

The State Council shall consists of not less than 30 and not more than 32

members, one half to be appointed by the Government (Official side) and the other half by recognised N.G.Os Service Association (Staff-side) to whom Government accord re-presentation of the State Council".

2. Under Rule 2 for item (7) the following viz., Secretary to Govt. (Co-ordination, Family Welfare), General Administration Dept., shall be substituted in place of Secretary to Government, General Administration (Ser.Wel) Department and the following, shall be incorporated as item 14 "14 Secretary to Government Education Department" and the existing item 14 shall be renumbered as 15.

3. A) Under Rule 3, the following item occuring at Sl.No. II (d) viz., A P. Panchayat Raj Teachers' Union, be deleted.

b) After item XIV, the following shall be added as item XV "XV Panchayat Raj Teachers Union Andhra Pradesh"

**J. JAYABHARATH REDDY**
Chief Secretary to Government

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

SERVICES ASSOCIATION - Renaming Panchayat Raj Teachers Union, as Progressive Recognised Teachers Union - Orders - Issued.

**GENERAL ADMINISTRATION (SERVICES WELFARE) DEPARTMENT**

G.O Ms No.256 Dt 31-05-2002

Read the following:

1. G.O Ms.No.604, Education Department, Dated : 20-5-1978.
2. G.O.Ms.No.303, Genl. Admn. (Ser. Wei) Department, dated: 22-06-1994
3. GO.Rt.No.926, Genl. Admn. (Ser. Wei) Department, Dated: 22-2-2002
4. From Panchayat Raj Teachers Union, A P. representation Dt: 4-5-2002 with C M. Office No. 2833/N/CMPL/2002, Dated: 13-5-2002.

****

**ORDER:**

The President and General Secretary of Panchayat Raj Teachers Union, Andhra Pradesh, in their representation dated 4-5-2002 informed the Government that they had changed the name of their Union from "Panchayat Raj Teachers' Union Andhra Pradesh" to Progressive Recognised Teachers' Union Andhra Pradesh", consequent to provincialisation of services of teachers working under Zilla Parishads (Z Ps) and Mandal Parishads (M.Ps).

2. They also requested the Government to approve the new name and continue to extend the benefits given to the Panchayat Raj Teachers' Union Andhra Pradesh to Progressive Recognised Teachers' Union Andhra Pradesh.

3. The Panchayat Raj Teachers' Union Andhra Pradesh has been given the membership in the A.P. Civil Services Joint Staff Council at State-Level. The PRTU has been given membership in the Joint Staff Council at District Level and also two Principal Office Bearers of the PRTU have been provided with OD. facility.

4. The representation of the President and General Secretary of the Panchayat Raj Teachers' Union Andhra Pradesh has been examined carefully and the Government approve the re-naming of the Panchayat Raj Teachers' Union Andhra Pradesh as "Progressive Recognised Teachers' Union Andhra Pradesh" and order that the benefits as mentioned in Para-3 above shall be continued as it is, to the Progressive Recognised Teachers' Union Andhra Pradesh The Government also direct that other facilities which are provided to the Panchayat Raj Teachers' Union Andhra Pradesh, and not listed in para - 3 shall continue to be extended to the Progressive Recognised Teachers' Union Andhra Pradesh.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

**K. SWAMINATHAN**
Chief Secretary to Government

చదవండి !

చదివించండి !!

# పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ

## విద్యా విషయిక మాస పత్రిక

టీచర్ల, విద్యార్థుల సమస్యలను ప్రతిబింబించే శీర్షికలతో కూడిన సంపాదకీయం, విద్యావిషయిక వ్యాసాలు, ఉపాధ్యాయులకు వచ్చే సందేహాలను నివృత్తి చేసే 'సందేహాలు - సమాధానాలు' కవితలు, వినూత్నమైన శీర్షికలతో ప్రచురిస్తున్న 'పంచాయతీరాజ్ ఉపాధ్యాయ' మాసపత్రికకు ప్రతి టీచర్ జీవిత చందాదారుడుగా చేరాలి.

వ్యాపారమును అభివృద్ధి పరచుకొనుటకు
వ్యాపారవేత్తలు, వారి ప్రకటనలను
'పంచాయతీరాజ్ ఉపాధ్యాయ'లో ప్రచురించండి

---

చదవండి !

చదివించండి !!

ఉపాధ్యాయ ఉద్యమ ఉద్దీపనలకు ఉపయుక్తమైన వివిధ విషయాలకు, సంఘానికి దీప్తిని సభ్యులకు స్ఫూర్తిని, చందాదారులకు సంతృప్తిని కలిగించే పత్రిక

# పంచాయతీరాజ్ ఉపాధ్యాయ

## విద్యా విషయిక మాస పత్రిక

చందాదారులుగా చేరండి !

చందాదారులుగా చేర్పించండి !!

**వార్షిక చందా రూ. 150/-**

**జీవిత చందా రూ. 1000/-**

చదవండి ! చదివించండి!!

# తెలంగాణ రాష్ట్ర
# పంచాయతీరాజ్ ఉపాధ్యాయ

విద్యావిషయిక మాసపత్రిక

## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టి.ఎస్.
## అధికార మాసపత్రిక

టీచర్ల, విద్యార్థుల సమస్యలను ప్రతిబింబించే
శీర్షికలతో కూడిన సంపాదకీయం,
విద్యావిషయిక వ్యాసాలు, ఉపాధ్యాయులకు వచ్చే సందేహాలను
నివృత్తి చేసే 'సందేహాలు - సమాధానాలు', కవితలు,
వినూత్నమైన శీర్షికలతో ప్రచురిస్తున్న
'తెలంగాణ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయ' మాసపత్రికకు
ప్రతి టీచర్ జీవిత చందాదారుడుగా చేరాలి.

వ్యాపారమును అభివృద్ధి పరచుకొనుటకు
వ్యాపారవేత్తలు వారి ప్రకటనలను
'తెలంగాణ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ' లో ప్రచురించండి

మండల మరియు జిల్లా పరిషత్ / ప్రభుత్వ /
ఎయిడెడ్ / మున్సిపాలిటీ / ఐటిడిఎ
ఉపాధ్యాయుల ఉజ్వల
భవిష్యత్తుకు సమస్యల పరిష్కారము కొరకు

# ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టి.ఎస్. లో

సభ్యులుగా చేరండి !

సభ్యులుగా చేర్పించండి !!

**సంవత్సర సభ్యత్వము**

**రూ. 100/-**



దారట్ల జీవన్
జిల్లా అధ్యక్షులు
9440241128

# PRTU TS

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం

ఆదిలాబాద్ జిల్లా



పర్వతి సత్యనారాయణ
జిల్లా ప్రధాన కార్యదర్శి
9866499998